పండుగలా విద్యా కానుక పంపిణీ


పెనుకొండ: జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ


మడకశిర: బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి


లేపాక్షి: ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో కిట్లను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

- జగనన్న కలను సాకారం చేయాలన్న ఎమ్మెల్యే శంకరనారాయణ
- నాణ్యమైన విద్యనందించడమే ధ్యేయమన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

పెనుకొండ: 'ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం.. ఆయన కలను ప్రతి విద్యార్థి నిజం చేయాలి' అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వ బడుల్లో చదవే విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి రూ.వేల కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఇందులో భాగంగానే జగనన్న విద్యాకానుక కింద పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, షూస్, సాక్సులు, ఇతర కానుకలను అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. గతంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలగా ఉన్న ఈ పాఠశాల నేడు కళాశాలగా రూపాంతరం చెందిందని, బాలికల ఉన్నత విద్యకు ఇది ఎంతో దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప, హెచ్‌ఎం జ్యోతిలత, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, ఎంపీడీఓ శివశంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌దేనని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ఆయన సోమవారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో 'జగనన్న విద్యా కానుక ' కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు ప్రభుత్వం బంగారు బాట వేస్తోందన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలల పునఃప్రారంభం రోజే విద్యార్థులకు కిట్లు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. గత ప్రభుత్వంలో సకాలంలో పుస్తకాలు అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఎంఈఓ భాస్కర్, హెచ్‌ఎం శకుంతలమ్మ, కౌన్సిలర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని నిడ్రగట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, డైరెక్టర్లు ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీటీసీ అనసూయ, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. జగనన్న విద్యాకానుక కిట్ల చూసి హర్షం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

గోరంట్ల: మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు ఆయా పాఠశాలల చైర్మన్లు, ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా విద్యా కానుక కిట్లను అందజేశారు. పుస్తకాలు, స్కూల్ బ్యాగు, యూనిఫామ్, బెల్టు, బూట్లు అందించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

హిందూపురం టౌన్: పట్టణ, మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఆయా వార్డుల, గ్రామాల పరిధిలోని పాఠశాలల్లో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొని విద్యార్థులకు విద్యా కానుక కిట్లను అందజేశారు.

గుడిబండ: మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 5,774 మంది విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేసినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

చిలమత్తూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ మండలంలో మొత్తం 76 పాఠశాలలు ఉండగా 4350 విద్యాకానుక కిట్లు పంపిణీ చేశామన్నారు.

అగళి: మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్య కానుక కింద అందిన కిట్లను జెడ్పీటీసీ ఉమేష్, హెచ్‌ఎం వరదరాజు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పరిగి: మండలంలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ జరిగింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దారు సౌజన్యలక్ష్మీ, ఎంఈఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ అవకాశాలను చక్కగా వినియోగించుకుని ఉన్నత చదువులు చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృపా సత్యరాజు, సర్పంచ్ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని ఉన్నత చదువులు చదివించి బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని సర్పంచ్ నరసింహప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ వజీర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలో ఎం.రాయాపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యా కానుక కిట్ల పంపిణీ జరిగింది.

హిందూపురం: పట్టణంలోని స్థానిక నేతాజీ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యా కానులకలు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి సీఎం జగన్ ఎంతో కృషి చేస్తున్నారని, అందరూ బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని 28వవార్డు కౌన్సిలర్ మల్లికార్జున సూచించారు.


ఉష్ణోగ్రత సమాచారం
(గరిష్ఠం)
హిందూపురం : 35.0
పెనుకొండ : 37.0
మడకశిర : 35.0

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

గోరంట్ల: మండల పరిధిలోని వానవోలులో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలిపారు. ఉదయం 7 గంటలకు వానవోలులో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

మల్లమోతుకపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణం

పరిగి: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శంకరనారాయణ చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని శ్రీరంగరాజుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మల్లమోతుకపల్లిలో స్థానికులు సీసీ రోడ్డు సమస్యను ఈ మధ్యనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. తాజాగా సచివాలయ నిధుల నుంచి రూ.8 లక్షలతో మల్లమోతుకపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సోమవారం వైస్ ఎంపీపీ వేదవతి, సర్పంచ్ మల్లక్కతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహారెడ్డి, సంజీవప్ప తదితరులు పనులను పరిశీలించారు.

ఘనంగా సామూహిక సీమంతం

అమరాపురం: మండలంలోని నిడ్రగట్ట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ అనసూయ, ఎంపీడీఓ మునిస్వామి పూలు, రవిక, గాజులు పండ్లు అందించి గర్భిణులను ఆశీర్వదించారు.

క్లుప్తంగా

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి


జగన్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

రొద్దం: మండల పరిధిలోని ఆర్ మరువపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి (47) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకరనారాయణ గ్రామానికి చేరుకుని మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన

హిందూపురం అర్బన్: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సీపీఐ నాయకులు ఇస్మాయిల్, బాబు, వెంకటేశప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు


ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

పెనుకొండ రూరల్: నగర పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం దగ్గర రహదారికి అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను సోమవారం నగర పంచాయతీ అధికారులు జేసీబీ సహాయంతో తొలగించారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకై ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

మడకశిరలో వర్షం

మడకశిరరూరల్: నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం మడకశిర, గుడిబండ, రొళ్ల ,అగళి మండలాల్లో వర్షం పడింది. మడకశిర మండలంలో 25.2 మి.మీ, గుడిబండలో 24 , రొళ్ల 16.2 ,అగళిలో 3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

డీఈఓకు పరామర్శ


డీఈఓ మీనాక్షిని పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ

లేపాక్షి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షిని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో పాటు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ సోమవారం మధ్యాహ్నం పరామర్శించారు. ఆపరేషన్ అనంతరం లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో విశ్రాంతి తీసుకుంటున్న డీఈఓను కలిసి ఆరోగ్యంపై ఆరా తీశారు.

పంచాయతీ కార్యదర్శిగా భాస్కర్

అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శిగా భాస్కర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గోరంట్ల మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతల స్వీకరణ

సోమందేపల్లి: మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నాగరాజురావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీంతో ఈఓఆర్డీగా పనిచేస్తున్న నాగరాజురావుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

భూ సర్వే పక్కాగా చేపట్టండి


అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కార్తీక్

గుడిబండ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూర్వేను పక్కగా చేపట్టాలని సబ్ కలెక్టర్ కార్తిక్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని కే.ఎన్.పల్లిలో చేపట్టిన భూర్వేను ఆయన తనిఖీ చేశారు. సర్వేయర్లు రైతులతో సమన్వయం చేసుకుంటూ భూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానిక రైతులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభూషణం, డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్‌పీరా. భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ రాం భూపాల్‌రెడ్డి, ఆర్ఐ బిలాల్, వీఆర్‌ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రథమ వార్షికోత్సవం

మడకశిరరూరల్: మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (సూపర్ స్పెషాలిటీ కంటి)ఆస్పత్రి ఏర్పాటు చేయడం మడకశిర ప్రాంత పేద ప్రజలకు వరం లాంటిదని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి డాక్టర్లు పేర్కొన్నారు. నీలకంఠేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ రఘువీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రంలో సోమవారం ఘనంగా ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్నారు. తొలిత వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు కంటి పరీక్షలు చేశారు. ఏడాదిలో 3,250 మందికి కంటి పరీక్షలు, 120 మందికి ఆపరేషన్లు చేసినట్లు వైద్యులు తెలిపారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

మెరుగైన వైద్యసేవలందించాలి

హిందూపురం టౌన్: అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్ అందుబాటులో లేనప్పుడు ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓలు ధైర్యంగా పనిచేసి రోగుల ప్రాణాలు నిలపాలని జిల్లా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ రోహిల్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్‌లో భాగంగా 4వ బ్యాచ్ ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓలకు వారం రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలన్నారు.


మాట్లాడుతున్న రోహిల్ కుమార్

పేకాటరాయుళ్ల అరెస్ట్

లేపాక్షి: మండలంలోని లేపాక్షి–మామిడిమాకుల పల్లి మధ్య ఉన్న పరిసర ప్రాంతంలో సోమవారం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ మునీర్ అహమ్మద్ తెలిపారు. 12 మంది పేకాటరాయుళ్లలో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా 9 మంది పరారీలో ఉన్నారన్నారు. వారి వద్ద నుంచి రూ.10,300తో పాటు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మట్టి తరలింపుపై కేసు నమోదు

సోమందేపల్లి: కేతగాని చెరువు గ్రామ సమీపంలోని వంక పొరంబోకు స్థలంలో అక్రమంగా మట్టి, ఇసుక తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం ఓ జేసీబీ, నాలుగు ట్రాక్టర్లలో మట్టిని తరలించడం కోసం గుంతలు ఏర్పాటు చేయడం పై సర్పంచ్ రామయాంజినేయులు, రెవెన్యూ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విజయ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

హిందూపురం: వర్షాకాలం సందర్భంగా వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ కింద మురుగు కాల్వలు, వాటర్ ట్యాంకులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం శానిటరీ అధికారులు, వార్డు శానిటరీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలిచ్చారు.

అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

అమరాపురం: 'మడకశిర వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక అంశం తిరుపతిలో విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముందు చర్చకు రాలేదు... కొంతమంది గిట్టని వారు చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మవద్దు' అని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ, తిప్పయ్య, శివకుమార్, త్రిలోక్‌నాథ్, సురేష్‌కుమార్, రామచంద్రప్ప తదితరులు తెలిపారు. వారు అమరాపురంలో విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లు స్తబ్దుగా ఉన్న వారు పార్టీ కోసం పనిచేస్తున్నామని మంత్రి ఎదుట చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేది అధిష్టానం అని మంత్రి చెప్పారని పేర్కొన్నారు.

చిన్నారి అదృశ్యం



పెనుకొండ: పట్టణంలోని దర్గాపేటకు చెందిన షేక్ ఖలీల్ కుమార్తె (4) అదృశ్యమైంది. బయట పిల్లలతో ఆడుకుంటున్న చిన్నారి సోమవారం మధ్యాహ్నం నుంచి కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించారు. అయినా ఆచూకీ కానరాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

రొద్దం: విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే శంకరనారాయణకు ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన్ను కలసి సమస్యను వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీబాయ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జలధి ఉత్సవం


జలధి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ: తాలూకాలోని వైఎన్ హొసకోట హోబళి మేఘల పాళ్య గ్రామంలో బెట్టద మారెమ్మదేవి జలధి ఉత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. మారెమ్మ కొండ కింద ఉన్న ఊటకుంటలో అమ్మవారికి గంగ పూజ, ప్రాణ ప్రతిష్ట, కలశ హారతి పూజలు ఘనంగా నిర్వహించారు. వైఎన్ హొసకోట, మేఘల పాళ్య గ్రామాలలో మారెమ్మ దేవతలను ఊరేగించారు. జలధి పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

యంత్ర సేవ పథకం రైతులకు వరం

మడకశిర: వైఎస్సార్ యంత్ర సేవ పథకం రైతులకు వరమని స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ఈ పథకం కింద మడకశిర నియోజకవర్గానికి 29 ట్రాక్టర్లు మంజూరవడంతో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఏడీఏ కృష్ణమీనన్, ఏఓలు వీరనరేష్, మంజునాథ్, శేఖర్ నాయక్, తిమ్మప్ప, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, జేఏసీ కన్వీనర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.


ట్రాక్టర్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం

పెనుకొండ: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని సబ్‌కలెక్టర్ కార్తీక్ పిలుపునిచ్చారు. పట్టణంలో సోమవారం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్తీక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సత్యనారాయణ, సీడీపీఓ శాంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. సీడీపీఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ర్యాలీ నిర్వహించారు. బాల కార్మికుల చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

అగళి: అంతర్జాతీయ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాల,బాలికల సంరక్షణ కోసం కృషి చేద్దామన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ సుబ్బారావు, సూపర్ వైజర్ లీలావతి, పంచాయతీ కార్యదర్శి వేణు, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

రొళ్ల: మండల కేంద్రంలో ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బాల కార్మికుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ చేపట్టారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా కృషి చేద్దామని తీర్మానించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సన్నమ్మ, ఎంపీహెచ్‌ఈఓ షమివుల్లా తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం అర్బన్: బాలకార్మిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని కార్మికశాఖ అధికారులు రమణారెడ్డి, శేఖర్‌బాబులు పేర్కొన్నారు. సోమవారం హిందూపురం పారిశ్రామికవాడలో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ అధికారిణి రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ బడివయస్సు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు.

అక్రమ మద్యం ధ్వంసం

పావగడ: తాలూకా వ్యాప్తంగా ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 812 లీటర్ల అక్రమ మద్యాన్ని సోమవారం ధ్వంసం చేశారు. స్థానిక రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారుల సమక్షంలో 711 లీటర్ల సారా, 13 లీటర్ల బెల్లం ఊట, 16 లీటర్ల కల్లు ధ్వంసం చేశామని మధుగిరి ఎక్సైస్ అధికారి చంద్రణ్ణ తెలిపారు.

గడప గడపలో ఆదరణ


అమరాపురం: నిడ్రగట్టలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నిడ్రగట్ట గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వారికి వివరించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. లక్కనపల్లి క్రాస్ నుంచి నిడ్రగట్టకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారిందని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే తిప్పేస్వామిని స్థానికులు కోరారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందని దీన్ని చూసి ఓర్వలేక పోతున్నారని ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. సంక్షేమ పథకాల అమలును చూసి టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌కు వణుకు పుట్టిందన్నారు. ఎన్ని యాత్రలు చేసిన వచ్చే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని, డైరెక్టర్లు గగన, లక్ష్మీదేవి, రాజేశ్వరి, ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ అనసూయమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, నాయకులు గుజ్జారప్ప, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.


హిందూపురం: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు.. ప్రజాప్రతినిధుల వద్ద హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 9వార్డు ఇన్‌చార్జి నాగరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ లక్ష్మీపురంలోని 9వవార్డులో శనివారం సాయంత్రం గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులపై పోటీలో నిలిచిన ప్రతిపక్ష పార్టీ నాయకుల కుటుంబాలకు కూడా ఎలాంటి వివక్ష చూపకుండ మేలు చేస్తూ సంక్షేమ పథకాలు అందించమన్నారు. ఈ వార్డులోని గంగమ్మనే అందుకు ఉదాహరణ అన్నారు. ఈమె 9వార్డు టీడీపీ కౌన్సిలర్ అత్త, టీడీపీ సానుభూతి పరురాలైనా అన్ని పథకాలు వర్తింపజేశామన్నారు. అలాగే టీడీపీ కార్యకర్త మంజు 20 ఏళ్ల పార్టీ కోసం పని చేసినా ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. చంద్రబాబులా ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్నీ అధికారంలో రాగానే మరిచిపోయే సీఎం జగన్ కాదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్నారన్నారు. బాలకృష్ణ ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూపించి తర్వాత కనిపించకుండా పోయారని వచ్చే ఎన్నికల్లో ఇలాంటి వారికి జనం బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, వైస్ చైర్మన్ జబీవుల్లా, సర్పంచ్ ఆనంద్, కౌన్సిలర్లు ముస్తక్, ఆయుబ్, మల్లికార్జున, రోషన్, నాగేంద్రమ్మ, కోఆప్షన్ సభ్యులు రహమత్ తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యం స్వాధీనం

రొద్దం: రేషన్ బియ్యాన్ని కర్ణాటకకు తరలిస్తున్న మారుతి అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. సోమవారం టాటాఏస్ వాహనంలో బియ్యం తరలిస్తుండగా పావడగ–పెనుకొండ ప్రధాన రహదారిపై పట్టుకున్నామన్నారు. వాహనం సీజ్ చేసి 50 కేజీలున్న 12 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.